



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
మే 31, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# పురస్కారాల పండుగ

**ప్రజాకవి కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డు బాలకృష్ణకు.. ఎన్‌టిఆర్ జాతీయ పురస్కారం మణిరత్నానికి పైడి జయరాజ్**

**అవార్డు అట్లూరి పూర్ణచందర్‌రావుకు నాగిరెడ్డిచక్రపాణి అవార్డు సుకుమార్‌కు బిఎన్‌రెడ్డి పురస్కారం**

**విజయ్ దేవరకొండకు కాంతారావు అవార్డు 2014- 23 కాలానికి గద్దర్ అవార్డులను ప్రకటించిన కమిటీ**

**రాజమౌళి రెండు సినిమాలు బాహుబలి2, ఆర్ఆర్ఆర్‌లు ఉత్తమ చిత్రాలుగా ఎంపిక**

**రుద్రమదేవి, బలగం, మహానటి తదితర చిత్రాలకు గద్దర్ పురస్కారాలు ప్రజాకవి కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డు**

**బాలకృష్ణ, సుకుమార్, మణిరత్నం, విజయ్ దేవరకొండ, అట్లూరి పూర్ణచంద్రరావు, యండమూరి వీరేంద్రనాథ్‌లకు అవార్డులు**

**రుద్రమదేవి, బాహుబలి 2, ఆర్‌ఆర్‌ఆర్, మహానటి, మహర్షి, అల వైకుంఠపురంలో, బలగం చిత్రాలకు గద్దర్ అవార్డులు**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గద్దర్ అవార్డులను 2024 ఏడాదిగాను గురువారం ప్రకటించిన విషయం తెలిసిందే. శుక్రవారం 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు గద్దర్ అవార్డులను ప్రకటించారు. ఏడాదికి మూడు చొప్పున ఉత్తమ చిత్రాలను అవార్డులకు ఎంపికచేశారు. ఈ మేరకు సినీ నటుడు, జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్ మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసి చిత్రాల పేర్లను తెలియజేశారు. ఎఫ్‌డిసి ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజుతో కలిసి ఆయన గద్దర్ అవార్డులను ప్రకటించారు. 2014 జూన్ 2 తర్వాత సెన్సార్ అయిన సినిమాల నుంచి డిసెంబర్ 2023 వరకు వచ్చిన చిత్రాలను పరిగణనలోకి తీసుకున్నట్లు మురళీ మోహన్ వెల్లడించారు. వాటితో పాటు స్పెషల్ జ్యూరీ అవార్డు, ఆరు ప్రత్యేక అవార్డులు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంలో ఇచ్చిన ఎన్టీఆర్ జాతీయ అవార్డు, రఘుపతి వెంకయ్య, బి.ఎన్. రెడ్డి, నాగిరెడ్డి– – చక్రపాణి అవార్డులతో పాటు అదనంగా పైడి జయరాజ్, కాంతారావు పేర్లతోనూ అవార్డులను మీడియా సమక్షంలో జ్యూరీ చైర్మన్ మురళీ మోహన్ ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రజాకవి కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డు, నందమూరి బాలకృష్ణకు ఎన్టీఆర్



నేషనల్ ఫిల్మ్ అవార్డు, దర్శకుడు మణిరత్నంకు పైడి జయరాజ్ ఫిల్మ్ అవార్డు, దర్శకుడు సుకుమార్‌కు బీఎన్‌రెడ్డి ఫిల్మ్ అవార్డు, నిర్మాత అట్లూరి పూర్ణచంద్రరావుకు నాగిరెడ్డి %–% చక్రపాణి ఫిల్మ్ అవార్డు, నటుడు విజయ్ దేవరకొండకు కాంతారావు ఫిల్మ్ అవార్డు, రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌కు రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డును ప్రకటించారు. ఇదిలాఉండగా 2014 నుంచి 2023 వరకు ప్రకటించిన ప్రథమ ఉత్తమ చిత్రాల్లో అనుష్క నటించిన రుద్రమదేవి, రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బాహుబలి 2, ఆర్‌ఆర్‌ఆర్, అలనాటి ఉత్తమ నటి సావిత్రి జీవితంపై తెరకెక్కిన మహానటి, మహేష్‌బాబు నటించిన మహర్షి, అల్లు అర్జున్ హీరోగా చేసిన అల వైకుంఠపురంలో, తెలంగాణ నేపథ్యంలో రూపుదిద్దుకున్న బలగం వంటి బ్లాక్‌బస్టర్ మూవీస్ ఉన్నాయి. ఈ జాబితాలో నిలిచిన చిత్రాలు తెలుగు సినీ పరిశ్రమలో వచ్చిన అత్యుత్తమ సృజనాత్మకతకు, సాంకేతిక విలువలకు అద్దం పడుతున్నాయి. ఇక తెలుగు సినిమాలకు వివిధ విభాగాలలో 2024 గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడం పట్ల తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సంతోషం వ్యక్తం చేసింది.



# పార్టీలో పదేళ్లు ఎంతో ఆవేదన అనుభవించా

**నా లేఖను బహిర్గతం చేసినవారికి అది అంతర్గత అంశమని తెలియదా?**

**కొత్త పార్టీ పెట్టే ఆలోచన లేదు**

**భాజపాతో జతకట్టే పార్టీలకు భవిష్యత్తు ఉండదు: ఎమ్మెల్సీ కవిత**

**ఆపరేషన్ కగార్ దుర్మార్గం**

**నంబల డెడ్ బాడీని ఇవ్వకపోవడం దారుణం**

**బిజెపి ప్రభుత్వంపై మండిపడ్డ కవిత**

**ఆదిలాబాద్:** భాజపాతో జతకట్టే పార్టీలకు రాజకీయంగా కొంతకాలం కలిసి వస్తుందేమో కానీ దీర్ఘకాలిక భవిష్యత్తు ఉండదని.. ఆ తర్వాత మరుగున పడటం ఖాయమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభిప్రాయపడ్డారు. ఇదే విషయాన్ని తాను కేసీఆర్‌కు చెప్పానన్నారు. పార్టీలో పదేళ్లుగా ఎన్నో ఆవేదనలను అనుభవించానని చెప్పారు. శుక్రవారం వివిధ ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మంచిర్యాలకు వచ్చిన ఆమె మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. తెలంగాణను సాధించిన పార్టీని గుండెల్లో పెట్టుకొని కాపాడుకోవాలనేది తన తాపత్రయం తప్పితే కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచన లేదని స్పష్టంచేశారు. 'ఏదైనా మిగతా 2లో



# కవిత పంచాయితీలో బిజెపిని ఎందుకు లాగుతారు

**బిఆర్ఎస్‌ను విలీనం చేసుకునే ఖర్మా మాకు పట్టలేదు**

**పదేళ్ల దోపిడీ చేసి...ఉద్యమకారులను అన్యాయం చేశారు**

**కాంగ్రెస్, టిడిపిలతో పొత్తు పెట్టుకున్నచరిత్ర వారిది**

**దమ్ముంటే కవిత మీడియా ముందు నిజాలు వెళ్లగక్కాలి**

**పాక్‌తో యుద్ధంపై రేవంత్ వ్యాఖ్యలు దుర్మార్గం**

**మీడియా సమావేశంలో బిజెపి ఎంపి రఘునందన్ రావు**

**హైదరాబాద్:** కవిత తన పంచాయితీ విషయాన్ని తండ్రి, అన్న కెటిఆర్‌లతో తేల్చుకోవాలని, మధ్యలో బిజెపిని ఎందుకు లాగుతోందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. బిఆర్ఎస్ వస్తామన్నా కలుపుకోవడానికి సిద్దంగా బిజెపి లేదని స్పష్టం చేశారు. ఈముందని మిమ్ములను చేర్చుకుంటామని అన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు కూడా అందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. అలాగే భాజపా ఎదుగుదలను ఆపాలని కుట్రలు పన్నుతున్నారని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. చిట్‌చాట్‌లు ఎందుకు?.. ధైర్యముంటే ప్రెస్‌మీట్‌లు పెట్టండి. తప్పుడు వార్తలు రాయిస్తున్నారని చెప్పడం ఎందుకు? భారాసతో మా పార్టీ అధిష్ఠానం ఎప్పుడూ మాట్లాడలేదు. లేనిపోని పంచాయితీలు ఎందుకు?.. కుండబద్దలు కొట్టినట్లు– చెప్పండి. చిట్‌చాట్‌ల పేరుతో మా పార్టీని వివాదంలోకి లాగొద్దని కవితకు విజ్ఞప్తి చేస్తున్నా. మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి.. మమ్మల్ని లాగొద్దు. తెరాస గతంలో అనేక పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2004లో కాంగ్రెస్‌తో తెరాస పొత్తు పెట్టుకుంది. 2009లో మహా కూటమి పేరుతో పలు పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2014లో పార్టీని మిగతా 2లో

# కాశ్మీర్ సమస్యను రగిల్చిందే కాంగ్రెస్

**75 ఏళ్లయినా రావణకాష్టంలా రగులుతోంది**

**ఆనాడే ఇందిర పివోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలే**

**రేవంత్ వ్యాఖ్యలు దారుణమన్న ఎంపి ఈటెల రాజేందర్**



**హైదరాబద్:** స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన ఇంకా కశ్మీర్ సమస్య అలాగే ఉంది అంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా అని ఎంపి ఈటెల రాజేందర్ ప్రశ్నించారు. కశ్మీర్ కి స్వతంత్రపతిపత్తి ఇచ్చి వివాదానికి ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీ కాదా అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. ఆనాడు ఇందిర గాంధీ పాక్ ఆక్రమిత కశ్మీర్ ను స్వాధీనం చేసుకొని మిగతా 2లో



# రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

**కమిషన్ ముందు చర్చించే అంశాలపై కెసిఆర్ చర్చలు**

**హరీష్ రావుతో సుదీర్ఘంగా చర్చించిన కెసిఆర్**

**గజ్వెల్:** కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు– చేసిందని కేసీఆర్ ఆరోపణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో మిగతా 2లో

# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

**ఈటెలతో హరీష్ రావు రహస్య భేటీ**

**కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం**

**కెసిఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ**

**ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం**

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు**

**హైదరాబాద్:** కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు మిగతా 2లో



# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా

**ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలా**

**పివోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా**

**రేవంతక రాహుల్ విమర్శలు దేనికి సూచన**

**పాక్‌కు మద్దుతగా మాట్లాడడం దుర్మార్గం**

**కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు**

**మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**న్యూఢిల్లీ:** భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రపంచానికి చెబుతున్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ చేసింది మిగతా 2లో

# ఫోర్త్ సిటీ ఫ్యూచర్ సిటీ వైపే ఇన్వెస్టర్ల చూపు: బండారు మనుదీప్

## శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం మహేశ్వరం మండలం

## ప్రముఖ రియాల్టర్ బండారు మనుదీప్‌తో వార్త మిర్రర్ ప్రతినిధి ప్రత్యేక ఇంటర్వ్యూ



**వార్త మిర్రర్ ప్రతినిధి: హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ కంప్లీట్ గా తగ్గిందని ప్రచారం జరుగుతుంది భూములు కానీ ప్లాట్స్ కానీ కొనడానికి ప్రజలు ముందుకు వస్తలేరని తెలిసింది దాంట్లో నిజం ఎంత.**



రియాల్టర్ మనుదీప్ : కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో హైడ్రా పేరుతో ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లో ఉన్న స్థలాలను ఇండ్ల నిర్మాణాలను కుల్చడం వల్ల హైదరాబాద్ చుట్టుపక్క ప్రాంతాల్లో ఎఫ్ పి ఎల్, బఫర్ జోన్లలో ప్లాట్లు కొనుగోలు చేయడం మానేశారు భయపడుతున్నారు కూడా హెచ్ఎండిఏ లేఔట్ లో ప్లాట్ కొనాలంటే గజానికి 28000/వేలు 35 వేల వరకు నడుస్తుంది కస్టమర్ ఒక ప్లాట్ కొనాలంటే కనీసం 50 లక్షల కావాలి ఈ ధరలతో పేద మధ్యతరగతి ప్రజలు ఓపెన్ ప్లాట్లు కొనలేకపోతున్నారూ పేద మధ్యతరగతి ప్రజల చూపంత ఫామ్ లేఔట్ పైనే పడింది అన్నారు, ఫామ్ లేఔట్ లో ఒక గుంట 121 గజం 13 లక్షల నుంచి ఐదు గుంటల భూమి కొంటె (605 గజాల భూమి) 65 లక్షలకే వస్తుందని అన్నారు, హెచ్ఎంటి లేఔట్ లో 200 గజాలకు వచ్చే ధరలోనే 605 గజాలు రావడం తో ఇన్వెస్టర్లు ఫామ్ లేఔట్ లోనే ఇన్వెస్ట్ చేయడానికి ఇష్టపడుతున్నారు,దీనికి తోడు ఎన్నో రకాల ఫ్రూట్స్ ప్లాంటేషన్ తో పచ్చని వాతావరణం లో ప్రకృతి ఒడిలో వారాంతరంలో కుటుంబ సభ్యులకు ఆరోగ్యంగా గడపచ్చని ఐటీ ఎంప్లాయిస్, బిజినెస్ పీపుల్స్, ప్రైవేట్ ఎంప్లాయిస్, గవర్నమెంట్ ఎంప్లాయిస్, ఫామ్ హౌస్ లు నిర్మించుకుంటున్నారని తెలిపారు

**వార్త మిర్రర్ ప్రతినిధి: మీ గ్రీన్ ఫీల్డ్స్ ఫేస్ 1, 2, 3 మహేశ్వరం మండలం లోనే లేఅవుట్ లు వేస్తున్నారు అక్కడ మీ వ్యాపారం ఇంత సక్సెస్ కావడానికి కారణాలు ఏమిటి**

రియాల్టర్ మనుదీప్: తెలంగాణ ప్రభుత్వం కొత్త నగరంగా ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీగా ప్రతిష్టాత్మకంగా చేపడుతుంది హైదరాబాద్ లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం మహేశ్వరం మండలం ఆ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది శ్రీశైలం నుంచి తిమ్మాపూర్ రోడ్డు 200 ఫీట్ల రోడ్డు ఏర్పాటు చేయడం, ఔటర్ రింగ్ రోడ్డుకు అతి సమీపంలో ఉండడం, విప్రో లాజిక్ స్టిక్, మలబార్ గోల్డ్ అండ్ జెంట్స్ మ్యానుఫ్యాక్చర్ యూనిట్, సంతూర్ మ్యానుఫ్యాక్చరింగ్, అమర్ రాజా బ్యాటరీ స్, నీలి సైకిల్ కంపెనీ, సిగ్ని ఇవి వెహికల్ కంపెనీ, 40 కి పైగా పరిశ్రమలు ఉండడం, 20,000 మందికి ఎంప్లాయిమెంట్ జోన్ గా 309 ఎకరాల్లో ఎలక్ట్రానిక్ సెజ్,అనేక డెవలప్మెంట్ అక్కడ ఇన్వెస్ట్ చేయడానికి ప్రజలు వస్తున్నారని తెలిపారు

**వార్త మిర్రర్ ప్రతినిధి: ఇప్పుడు మీరు గ్రీన్ ఫీల్డ్ ఫేస్ 3 లో మీరు లేఅవుట్ లో కస్టమర్లకు మీరు అందించే వాటిపై వివరంగా చెప్పండి**

రియాల్టర్ మనుదీప్: మా కలసపాటి డెవలపర్స్ గ్రీన్ ఫీల్డ్స్ ఫేస్ 3 లో పేద మధ్యతరగతి వాళ్లు కూడా ఇన్వెస్ట్ చేసే విధంగా 1 గుంట భూమి నుంచి 6 గుంటల భూమిని ఏర్పాటు చేశాము, నాలా కన్వర్షన్ తో కస్టమర్లకు అందిస్తున్నాము, ప్రతి ప్లాటుకు 6 రకాల ఫ్రూట్స్ ప్లాంటేషన్ ఏర్పాటు చేస్తున్నాము, ఒక రోల్ మోడల్ గెస్ట్ హౌస్ నిర్మిస్తున్నాము డ్రిప్ ఇరిగేషన్ సిస్టంతో కస్టమర్లకు అందిస్తున్నాము అని తెలిపారు

# సంవిధాన్ బచావో నూతన కమిటీ సభ్యురాలుగా జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్

## భారత్ జూడో యాత్ర స్పూర్తిదాయకమే సంవిధాన్ బచావో ఉద్యమం

## బిజెపి కుటిల రాజకీయాలకు వ్యతిరేకంగా దేశ పౌరుల చైతన్యం చేయడానికి ఈ ఉద్యమం



దేవరకొండ మే 30 వార్త మిర్రర్ : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కమిటీలకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. ఈ కమిటీలలో భాగంగా సంవిధాన్ బచావో నూతన కమిటీ సభ్యురాలుగా భారత్ జూడో యాత్రి రాష్ట్ర సర్పంచుల ఫోరం మహిళా అధ్యక్షురాలు టి పిసిసి ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యురాలు జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ మాట్లాడుతూ ఈ కమిటీలో సభ్యురాలుగా అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన విధానం బచావో కార్యక్రమం భారత రాజ్యాంగాన్ని మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శలను కాపాడడానికి వాటిపై కేంద్ర ప్రభుత్వం నుండి జరుగుతున్న దాడులను ఎదుర్కోవడానికి ఉద్దేశించిన ఒక దేశవ్యాప్త ఉద్యమమే సంవిధాన్ బచావో అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీ ప్రజలలో రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పడానికి దేశంలో నిరంతర ఉద్యమం కొనసాగడానికి దోహదపడుతుందని ఆమె అన్నారు. ఈ ఉద్యమం ద్వారా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం సమానత్వం మరియు అంబేద్కర్ ఆదర్శాలను ప్రోత్సహించడానికి మరింత దోహదపడుతుందని ఇది అనుసరిస్తున్న బిజెపి కుటిల రాజకీయాలకు వ్యతిరేకంగా దేశ పౌరులను చైతన్యం చేస్తూ ఒక రాజకీయ సందేశంగా పనిచేస్తుందని ఆమె తెలియజేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర స్పూర్తిదాయకంగా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు నిర్వహించిన భారత్ జోడోయాత్ర యొక్క స్పూర్తిని మరింత కొనసాగించే దిశగా ఇది భారతదేశంలో యువజన రాజకీయాలను ఎదుర్కోవడమే లక్ష్యంగా ఈ ఉద్యమం కొనసాగుతుందని ఆమె తెలియజేశారు.

## 'కాంగ్రెస్‌కు ముని మనవడు వయస్సున్న పార్టీ మీది"

హైదరాబాద్: గాంధీ కుటుంబం గురించి బీజేపీ నేతలు తప్పుగా మాట్లాడుతున్నారంటూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. నిజాయితీ, నీతి, త్యాగం, ప్రేమ కల్గిన గాంధీ కుటుంబం నుంచి వచ్చిన ఒక నేత రాహుల్ గాంధీ అని జగ్గారెడ్డి అన్నారు. అటువంటి వారిపై బీజేపీ నేతలు ఇష్టారీతిన మాట్లాడటం తగదన్నారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావుకు గౌరవం ఇస్తానని, కానీ ఆయన లిమిట్స్ దాటి మాట్లాడుతున్నారంటూ హెచ్చరించారు. కిషన్ రెడ్డి మొట్టికాయలకు రఘునందన్ మైండ్ బ్లాండ్ అయ్యిందని ఎద్దేవా చేశారు జగ్గారెడ్డి.

**సర్దార్ పటేల్ మావాడు అంటున్నారు...**

'1885 లో కాంగ్రెస్ ఆవిర్భవించింది... బీజేపీ పుట్టింది 1980. కాంగ్రెస్ చరిత్రకు బీజేపీ చరిత్రకు వంద ఏళ్ళ తేడా ఉంది. బీజేపీ పుట్టి కేవలం 45 ఏళ్ళు అయింది. కాంగ్రెస్‌కు ముని మనవడు వయస్సున్న పార్టీ మీది. మోతీలాల్ నెహ్రూ , జవహర్ లాల్ నెహ్రూ , ఇంధిరా గాంధీ ... వీరంతా స్వాతంత్ర్యానికి ముందు పుట్టిన వారే. మోదీ, కిషన్ రెడ్డి, బండి సంజయ్ ,రణమఘునందన్ రావు స్వాతంత్యం తర్వాతే పుట్టారు.

రఘనందన్ రావు చరిత్ర తెలుసుకో... రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి నీది కాదు. చరిత్ర పై చర్చ చేసే దమ్ము ఉందా?, గాంధీ కుటుంబం ఏలిన రోజు... బీజేపీ లో ఇప్పుడు విమర్శిస్తున్న వారు ఇంకా పుట్టలేదు. స్వాతంత్ర్య వచ్చిన నాడు పరిస్థితులు ఎలా ఉండెనో ఎవరికి తెలుసు.నెహ్రూ ప్రధాని అయిన తర్వాత 545 సంస్థానాలకు భారత్‌లో విలీనం చేశారు. మీకు ఎవరు దిక్కు లేక సర్దార్ పటేల్ మావాడు అంటున్నారు.

**కాశ్మీర్‌ను కాపాడింది నెహ్రూనే..**

కాశ్మీర్ భారత్ నుంచి విడిపోకుండా నెహ్రూ కాపాడాడు. బీజేపీ నేతలకు ఆదిత్య 369 సినిమా లోలాగ టైం మిషన్ లో వందేళ్లు వెనక్కి తీసుకుపోవాలి. బీజేపీకి ఎజెండా లేదు... కాంగ్రెస్ సముద్రం లోని ఒక బిందె నీళ్లు తీసుకొని జీవిస్తున్నారు. ఆ బిందెడు నీల్లే సర్దార్ వల్లబాయి పటేల్' అంటూ జగ్గారెడ్డి పేర్కొన్నారు.





## మూడోరోజూ కొనసాగిన కాంగ్రెస్ సమీక్షలు

**నల్లగొండ, భువనగిరి పార్లమెంటు నేతలతో మీనాక్షి నటరాజన్ ముఖాముఖి...**

**నేడు ఖమ్మం జిల్లాలో మీనాక్షి, డిప్యూటీ సీఎం భట్టి, మహేశ్‌గౌడ్ పర్యటన**

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గాల వారీ సమీక్షలు కొనసాగుతున్నాయి. మూడోరోజు శుక్రవారం పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నల్లగొండ, భువనగిరి లోక్‌సభ నియోజకవర్గాల నేతలతో మాట్లాడారు. రెండు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో ముఖాముఖి మాట్లాడిన ఆమె ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్టీ పరిస్థితి, రాజకీయ సమీకరణలు, రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రచారం, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలపై నాయకుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. జనగామ నియోజకవర్గం నుంచి గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన కొమ్మూరి ప్రతాపరెడ్డి ఓటమిపై మీనాక్షి ఆరా తీసినట్టు తెలిసింది. 'మీరు ఎందుకు ఓడిపోయారు?'అని ప్రతాపరెడ్డిని మీనాక్షి ప్రశ్నించగా.. కాంగ్రెస్ పార్టీ నేతలే ఇందుకు కారణమని ఆయన చెప్పినట్లు సమాచారం. కాగా, మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ శనివారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటల నుంచి ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్ష అనంతరం ఆదివాసీ విభాగం సమావేశంలో వారు పాల్గొంటారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీలు బలరాం నాయక్, రఘురామ్ రెడ్డి, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ నాయకులు ఈ సమావేశాలకు హాజరుకానున్నారని తెలిపాయి.



## ముఖ్యమంత్రీ సహాయ నిది చెక్కులను అందజేసిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి

వార్త మిర్రర్ మోత్కూర్ మే 30 మోత్కుర్ : ఇటీవల వివిధ అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి ముఖ్యమంత్రి సహాయ నిధుల కొరకు అప్లై చేయగా భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ లి సహకారం తో మంజూరైన మూడు లక్షల యాభై రెండు వేల తొమ్మిది చెక్కులను ఈ రోజు లిజిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి,చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, మాజీ సర్పంచ్ లు తండా సత్తయ్య, చేతరాసి వీరస్వామి, ఎ ఎం సి డైరెక్టర్ ఎమ్ డి సమీర్, బుషిపాక నర్సింహ,టౌన్ కాంగ్రెస్ నాయకుడు కారుపోతుల వెంకన్న గౌడ్, మండల కాంగ్రెస్ కార్యదర్శి బత్తిని శేఖర్, ఓ బి సి విభాగం మండల అధ్యక్షుడు కారుపోతుల శ్రీనివాస్,కెమిడి సైదులు, మాజీ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు మెంట నాగేష్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్,పల్లెర్ల వెంకన్న,బండి మధు మురారిశెట్టి శ్రీధర్,కాశమేని రవి, దేగయ్య,బుషిపాక భూపాల్, తదితరులు పాల్గొన్నారు

**లబ్ధిదారుల వివరాలు**

1. గంధమల్ల మల్లయ్య...50,000/- 2. అన్నేపు సత్యనారాయణ...30,500/-
3. బొల్లెపల్లి శ్రవణ్ కుమార్...29,000/- 4. పాదం కిరణ్ కుమార్...34500/-
5. ఓర్సు రాకేష్...60,000/- 6. పురుగుల ప్రవల్లిక...34,000/-
7. జంగా శివ....42,000/- 8. నల్ల రవికుమార్...60,000/-
9. అన్నేపు సత్యనారాయణ...12,000/-

## ప్రపంచ సుందరి ఎవరో తేలేది నేడే




హైదరాబాద్: ప్రపంచ సుందరి ఎవరో శనివారం తేలబోతోంది. హైదరాబాద్‌లో అట్టహాసంగా జరుగుతున్న మిస్ వరల్డ్ 72వ ఎడిషన్ పోటీల గ్రాండ్ ఫినాలె (ఫైనల్స్) శనివారం రాత్రి జరగబోతోంది. హైటెక్స్ వేదికగా సాగే ఈ కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన 40 మంది పోటీలో నిలవబోతున్నారు. వారిలో ఒకరు ప్రతిష్టాత్మక ప్రపంచ సుందరి బ్లూ క్రౌన్‌ను సొంతం చేసుకోనున్నారు. ఈ పోటీలను ప్రత్యక్షంగా దాదాపు మూడున్నర వేల మంది తిలకించనుండగా, టీవీల్లో ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది వీక్షించనున్నారు. మిస్ వరల్డ్ సంస్థ ఈ మేరకు భారీ ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా పలువురు మంత్రులు, వివిధ రంగాల ప్రముఖులు వేడుకను ప్రత్యక్షంగా తిలకించనున్నారు. విజేతగా నిలిచే కొత్త ప్రపంచ సుందరికి ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిస్టీనా పిష్కోవా (చెక్ రిపబ్లిక్) దాదాపు రూ.6.21 కోట్ల విలువైన బ్లూ క్రౌన్‌ను అలంకరించనుంది. శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి అర్ధరాత్రి వరకు గ్రాండ్ ఫినాలే కొనసాగనుంది. విజేతకు దాదాపు రూ.ఎనిమిదిన్నర కోట్ల ప్రైజ్ మనీ దక్కనుంది.

**10 మందికి బెర్తులు ఖరారు**

తుది పోటీ 40 మంది మధ్య సాగనుంది. ప్రస్తుతం పోటీలోఉన్న 108 దేశాల సుందరీమణులను నాలుగు ఖండాల వారీగా విభజించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఐదు చాలెంజ్‌ల ద్వారా ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో 16 మంది ఎంపికయ్యారు. మిగతా 24 మందిని శనివారం జరిగే క్వార్టర్ ఫైనల్స్‌లో న్యాయనిర్ణేతలు ఎంపిక చేస్తారు. మొత్తం 40 మంది నుంచి వివిధ పద్ధతుల ద్వారా ఒక్కో ఖండం నుంచి ఐదుగురు చొప్పున మొత్తం 20 మందిని షార్ట్ లిస్టు చేస్తారు. సెమీ ఫైనల్స్‌లో ఒక్కో ఖండం నుంచి ఇద్దరు చొప్పున మొత్తం 8 మందిని ఫైనల్స్‌కు ఎంపిక చేస్తారు. వీరినుంచి విజేతను, మొదటి, రెండు, మూడో రన్నరప్‌లను ప్రకటిస్తారు.

**అలరించనున్న బాలీవుడ్ తారలు**

మిస్ వరల్డ్ 2016 స్టెఫానీ డెల్ వాలె, భారతీయ ప్రెజెంటర్ సచిన్ కుంభర్ హోస్టులుగా వ్యవహరిస్తారు. బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ ఫైనల్స్‌లో స్టేజ్ పైన లైవ్ ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ప్రపంచ సుందరి పోటీలకు ప్రధాన న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తున్న సినీ నటుడు సోనూసూద్‌కు ఈ సందర్భంగా మానవతావాది పురస్కారాన్ని మిస్ వరల్డ్ సంస్థ అందించనుంది. కోవిడ్ సహా వివిధ సందర్భాల్లో ఆయన చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు గాను ఈ పురస్కారం ప్రదానం చేయనున్నారు. సోనూసూద్ కాకుండా, ఇతర జ్యూరీలుగా సుధారెడ్డి, డాక్టర్ కారినా టర్రెల్ (మిస్ ఇంగ్లాండ్ 2014), మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ, మిస్ వరల్డ్ 2017, బాలీవుడ్ నటి మానుషి చిల్లర్ వ్యవహరించనున్నారు.

**వివిధ చాలెంజ్‌ల ద్వారా ఎంపికైన వారు వీరే..**

స్పోర్ట్స్ చాలెంజ్: విజేత మిస్ ఎస్తోనియా ఎలిస్ రాండ్‌మా టాలెంట్ చాలెంజ్: విజేత మిస్ ఇండోనేసియా మొనికా కెజియా సెంబిరింగ్ హెడ్ టు హెడ్ చాలెంజ్: విజేతలు మిస్ వేల్స్, మిస్ తుర్కియే, మిస్ ట్రినిడాడ్%-%టొబాగో, మిస్ జాంబియా ఫైనల్ పోటీలో ఆసియా నుంచి తుర్కియే భామ ఇదిల్ బిల్గెన్, ఆఫ్రికా నుంచి ఫెయిత్ బ్వాల్వా, అమెరికా%-%కరీబియన్ దీవుల నుంచి ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందిన అన్నా లిసే నాన్టన్, యూరప్ నుంచి వేల్స్ ముద్దుగుమ్మ విల్లీ మీ ఆడమ్స్ ఎంపికయ్యారు.

టాప్ మోడల్ చాలెంజ్: విజేతలు: మిస్ ఇండియా, మిస్ నమీబియా, మిస్ మార్టినిక్, మిస్ ఐర్లాండ్ రెండు రోజుల క్రితం జరిగిన మల్టీమీడియా చాలెంజ్‌లో ఆఫ్రికా నుంచి కామెరూన్ సుందరి ఇస్సీ ప్రిన్సెస్, అమెరికా నుంచి డొమినిక్ రిపబ్లిక్ నుంచి మాయ్‌రా డెల్‌గాడో, ఏషియా%-%ఓ్యానియా నుంచి థాయ్‌లాండ్ ముద్దుగుమ్మ సుచతా చౌంగ్‌శ్రీ, యూరప్ నుంచి మోంటెనిగ్రో సుందరి ఆండ్రీ నికోలిక్‌లు విజయం సాధించారు.

**మిల్లా మాగీపై మిస్ వరల్డ్ సంస్థ చర్యలు: జయేశ్ రంజన్**

పోటీల నుంచి అర్ధాంతరంగా నిష్క్రమించి పోటీల తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీపై మిస్ వరల్డ్ సంస్థ న్యాయపరంగా చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు. లండన్ కోర్టులో కేసు దాఖలు చేసిందని వెల్లడించారు. అక్కడి ప్రభుత్వం కూడా ఆమెపై చర్యలకు ఉపక్రమించిందని చెప్పారు. ఆమె చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రభుత్వం కూడా విచారణ జరిపినా ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని స్పష్టం చేశారు.

**2న రాజ్‌భవన్‌కు కొత్త ప్రపంచ సుందరి**

హైటెక్స్‌లో జరిగే మిస్ వరల్డ్ తుది పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జయేశ్ రంజన్ తెలిపారు. శనివారం విజేతగా నిలిచి కొత్త ప్రపంచ సుందరిగా అవతరించే యువతి జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో జరిగే ప్రభుత్వ అధికారిక కార్యక్రమానికి హాజరవుతుందని వెల్లడించారు.



## పారిశుద్ధ్య పనులు మెరుగైన సేవలు అందించుటకు మున్సిపాలిటీకి 12 మినీ ట్రక్కులు

మిర్యాలగూడ, మే 30:-( వార్త మిర్రర్)

మిర్యాలగూడ పట్టణంలో పారిశుధ్య పనులు మరింత మెరుగైన పద్ధతిలో సేవలందించేందుకు గాను సుమారు 12 మినీ ట్రక్కులు మిర్యాలగూడ మున్సిపాలిటీకి వచ్చాయి. గత జనవరి 2024 మున్సిపల్ పాలకవర్గం ఆఖరి సమావేశంలో మినీ ట్రక్కుల కొనుగోలుకు తీర్మానించారు. ఆన్ లైన్ టెండర్ల ద్వారా సుమారు కోటిన్నర రూపాయలకు కొనుగోలు చేసినట్టు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం సుమారు 45 వరకు ఉన్నాయి. కొనుగోలుతో చెత్తావార్డుల్లో తిరిగి డంపింగ్ యార్డుకు చేరవేసే పనులు మేరుగు పడనున్నాయి. మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న వంద రోజుల కార్యక్రమం నాడు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రారంభించ నున్నారని అధికార వర్గాల ద్వారా తెలిసింది.



## ఎరువులు ఈపాస్ మెషిన్ తోనే విక్రయాలు నిర్వహించాలి డీలర్లు విక్రయధరల పట్టికలను షాపులలో విధిగా ఏర్పాటు చేయాలి నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

మిర్యాలగూడ , మే 30:- (వార్త మిర్రర్) : రైతులకు నాసిరకం విత్తనాలు పురుగు మందులు అమ్మి కీడు తలపెట్టొద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి.శ్రావణ్ కుమార్ అన్నారు. మిర్యాలగూడ మండల రైతువేదికలో గురువారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని ఇన్పుట్ డీలర్లను వానాకాలం సీజన్లో సమాయత్త పరుస్తూ నిర్వహించిన పునశ్చరణ సమావేశంలో శ్రవణ్ కుమార్ మాట్లాడుతూడీలర్లు అందరూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాలు కొన్న ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే వారిపై శాఖాపర కఠిన చర్యలుతీసుకోవడంజరుగుతుందని హెచ్చరించారు. విత్తనాలు ఎమ్మార్పీ ధరకు మించి అమ్మరాదని, ఎరువులు ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే విక్రయాలు నిర్వహించాలన్నారు. వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలు పెడదారి కట్టేందుకు సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు నిర్వహిస్తున్నామన్నారు. డీలర్లు అందరు షాప్ లలో విక్రయ ధరల బోర్డులను విధిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో మిర్యాలగూడ ఇంచార్జ్ ఎడిఎ డి.సైదానాయక్, ఇన్చార్జ్ ఏడిఏ మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారులు శివరాం కుమార్, విశ్వం, సరిత, కిషోర్ నాయక్, డివిజన్ పరిధిలోని డీలర్లు, ఏఈవోలు రమేష్ నాయక్,షఫీ,జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.




## ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ రక్తదాన శిబిరం గోడ పత్రికను ఆవిష్కరించిన- దేవాదాయ అటవి శాఖ మంత్రి కొండా సురేఖ

### తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అండగా నిలుద్దాం -నాగవల్లి నరేందర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం చేపడుతున్న రక్తదాన శిబిరం విజయవంతం చేయాలని రక్తదాన శిబిరం గోడ పత్రికను దేవాలయ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా అనేది ఒక వారసత్వ రక్త రుగ్మత, దీనిలో శరీరం తగినంత హిమోగ్లోబిన్ (ఎర్ర రక్త కణాలలో ఆక్సిజన్‌ను తీసుకువెళ్ళే ప్రోటీన్) ఉత్పత్తి చేయదు, లేదా అసాధారణమైన హిమోగ్లోబిన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ లోపం వల్ల ఎర్ర రక్త కణాలు త్వరగా నాశనం అవుతాయి, రక్తహీనతకు దారితీస్తుంది అన్నారు చిన్నారులను ఆదుకునే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ నిర్వాహకులు నాగవెల్లి నరేందర్ ను అభినంది



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 30

జగిత్యాల పట్టణ%శీ% చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తొమ్మిదవ శుక్రవారం తేదీ: 30.05.2025 చవితి పర్వదినం పురస్కరించుకొని అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేశారు. మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు సమర్పించబడతాయని, మాతలు అందరు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించగలరని కోరారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మ కర్త భారతాల రాజసాగర్, అర్చకుల, చిలుకముక్కు నాగరాజు మరియు మహిళా సమితి సభ్యులు లత, జయశ్రీ, అన్నపూర్ణ, భాగ్య లక్ష్మి, ప్రియాంక, భవాని, 'తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల పోడు భూముల సమస్య పరిష్కరించాలి

### రాష్ట్ర తుడుం దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల రవీందర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 30

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ, మండల వ్యాప్తంగా ఆదివాసీ జీవన విధానం ను తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ముందుగానే హామీ ఇచ్చిన విధంగా ఆదివాసీల పొడు భూముల సమస్యలను పరిష్కరించాలని విద్యా, వైద్య సౌకర్యాలను ప్రభుత్వం సంపూర్ణ వంతంగా అందించడం లేదని ఆదివాసీ గిరిజన శాఖలో అధికారులు సమస్యల పట్ల స్పందించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలకు పెద్ద పీట వేస్తా అని హామీ ఇచ్చిన ప్రభుత్వం తక్షణమే వాటిని నెరవేర్చలని ఆయన విజ్ఞప్తి చేశారు. వడ్డెలింగాపూర్ పరిసర ప్రాంతాలను ఐటిడిఏ పరిధిలో చేర్చాలి రాయికల్ మండలం వడ్డే లింగాపూర్ గ్రామానికి అనుసంధానంగా ఉన్న అనేక ఆదివాసి గిరిజన గూడెంలను, గ్రామాలను మరియు రాయికల్ పట్టణ, మండల వ్యాప్త ప్రజల విస్తీర్ణాన్ని ఆదివాసి గిరిజన శాఖ ఉట్నూరు ఐటి డి ఎ పరిధిలోకి చేర్చాలని, అనేక తరాలుగా అభివృద్ధికి నోచుకోని ఎస్టీలకు దీనివలన అనేక ఉపాధి,



ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆత్రం రవీందర్, పరచ శంకర్, తదితరులు పాల్గొన్నారు

## భగీరథుడి సహనం పట్టుదల ప్రతి ఒక్కరిలోనూ ఉండాలి- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

వనపర్తి పట్టణంలోని మర్రికుంటలో నూతనంగా ఏర్పాటుచేసిన ఏకశిల భగీరథ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భగీరథుడి పట్టుదల మనందరిలోన ఉండాలని మనం చేపట్టే పనులను పూర్తి చేసే వరకు వదిలిపెట్టకూడదని ఎమ్మెల్యే సూచించారు, తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించబోతుందని అందులో సగరులకు సైతం రాజకీయపరమైన అవకాశాలు రాబోతు న్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వనపర్తి నియోజ కవర్గంలో జిల్లా స్థాయి నామినేటెడ్ పదవికి మన సగర సోదరుడైన గోవర్ధన్ సాగర్ ను నియమించామని ఎమ్మెల్యే తెలిపారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోని సగరులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించిన ప్రభుత్వం ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే గుర్తులు చేశారు.సగరుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో ఒక సమావేశం ఏర్పాటు చేసుకుందామని మీ సంఘంలోని ముఖ్యులు మాట్లాడుకునే సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారువనపర్తి పట్టణంలోని సగరుల కోసం కళ్యాణ మండపాన్ని సంబంధించి నివేదికలు తయారు చేయాలని ఎమ్మెల్యే సంఘం నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, జిల్లా అడక్ కమిటీ కన్వీనర్ మోడల తిరుపతయ్య సాగర్, జిల్లా గ్రంధాల అధ్యక్షుడు గోవర్ధన్ సగర, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యం సాగర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హరికిషన్ సాగర్, రాష్ట్ర గౌరవ సలహాదారులు ఆర్బి ఆంజనేయులు, రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, మరికుంట సగర అధ్యక్షులు చీర్ల ఆంజనేయులు ,రాష్ట్ర మహిళా మాజీ అధ్యక్షురాలు మహేశ్వరి సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర,ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్రాములు సగర,కోశాధికారి దిండి రామస్వామి సగర,గ్రేటర్ హైదరాబాద్ యువజన సంఘం అధ్యక్షులు



ఎర్రంశెట్టి సీతారాం సగర,నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు సగర, గద్వాల జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ సగర, వనపర్తి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ సాగర రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సగర, మాజీ కౌన్సిలర్ చీర్ల సత్యం సగర, వనపర్తి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చీర్ల జనార్ధన్ సగర, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజు సాగర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు చిలుక జ్యోతి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి చీర్ల జ్యోతి,గొబ్బూరి చంద్రాయుడు సగర ఛీర్ల నాగేంద్రం సగర, టౌన్ యూత్ అధ్యక్షులు చీర్ల మహేష్ సాగర్, మర్రికుంట ప్రధాన కార్యదర్శి చీర్ల రాజు సగర కోశాధికారి మో డల శివసాగర్ ఉపాధ్యక్షులు యాదగిరి సాగర్ పట్టణ మాజీ అధ్యక్షులు చీర్ల పెదనాగులు సగర,. ప్రధాన కార్యదర్శి చీర్ల రాజు. గౌరవ అధ్యక్షులు చీర్ల నాగేంద్రం. కోశాధికారి మోడల్ శివ. ఉపాధ్యక్షులు మోడల్ యాదగిరి. చీర్లనాగ స్వామి. చీర్ల జనార్ధన్. చీర్ల శ్రీనివాసులు. చీర్ల అయ్యన్న చీర్ల సత్యం చీర్ల నాగరాజు. మహేష్. గుంటి సుధాకర్. గుంటి మహేష్. రాజు.ఛీర్ల శాంతన్న సగర, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో 120 మంది క్రీడాకారులకు (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి అందజేత

### క్రీడాకారులలో నైపుణ్యాలను వెలికి తీసేందుకు వేసవి శిక్షణ శిబిరాలు-డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో జిల్లా యువజన వేసవి క్రీడా శిక్షణా శిబిరము-2025 జడ్పీహెచ్ఎస్ అనాజీపురం క్రీడా మైదానంలో 30వ రోజు రాష్ట్ర క్రీడా యువజన మరియు క్రీడల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఖో-ఖో వేసవి క్రీడా ఉచిత శిక్షణ 30వ రోజు సందర్భంగా ముఖ్యఅతిథిగా ఆర్ఎస్.కె ఫౌండేషన్ అధినేత సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ క్యాంపు




లో పాల్గొన్న 120 మంది క్రీడాకారులకు క్రీడ సామాగ్రి క్యారం, చెస్, వాలీబాల్ ,రింగ్ బాల్ , క్రీడ సామాగ్రిని పంపిణీ పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులలో నైపుణ్యాలను వెలికి తీసేందుకు వేసవి శిక్షణా శిబిరాలను విద్యార్థులు వినియోగించుకోవాలని, ప్రోత్సహించడానికి ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడలతో స్నేహ సంబంధాలు పెరుగు తాయన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ ఎస్ కే టీం సభ్యుడు బాత్కా అశోక్ యాదవ్,అరవింద్, రఫిక్, నవీన్, ఇంద్రయ్య, వెంకటేష్, బాలకృష్ణ క్యాంపు నిర్వహణ అధికారి (కోచ్) పిట్టల అంజయ్య, శ్రీశైలం నవీన్ సాయినాథ్, వర్షిత, గణేష్, నవీన్ గ్రామ యువత పాల్గొన్నారు.

# లక్ష్మీ విజయ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన ప్రారంభోత్సవం

### డాక్టర్ రమావత్ శంకర్ నాయక్- డాక్టర్ విజయ

దేవరకొండ, మే 30 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణ,పరిసర ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడకుండా పట్టణంలోని అధునాతన టెక్నాలజీ తో ప్రారంభమైన లక్ష్మీ విజయ స్పెషాలిటీ హాస్పిటల్ యొక్క వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రమావత్ శంకర్ నాయక్ డాక్టర్ విజయ అన్నారు.శుక్రవారం పట్టణంలోని గాంధీ నగర్ లో జ్యోతి ప్రజ్వలన చేసి హాస్పిటల్ నూతన భవనం ను ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా అత్యంత విజయవంతంగా చేసిన ప్రతి సర్జరీ 100% సక్సెస్ అవుతూ, వైద్యరంగంలో అపార అనుభవంతో నేడు నూతన టెక్నాలజీ మరియు నూతన పరికరాలతో 50 బెడ్స్ సామర్థ్యం గల సొంత నూతన భవనంలోకి మార్చ బడిందని అన్నారు.






# స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

### ఆర్ కృష్ణయ్య, భేరి రామ్ చందర్ యాదవ్ డిమాండ్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : విద్యానగర్ బిసి భవన్ స్థానిక సంస్థల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్స్ కేటాయించాలని డిమాండ్ చేసిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపి ఆర్ కృష్ణయ్య , బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ స్థానిక సంస్థల్లో( సర్పంచ్, ఎం.పి.టి.సి, జెడ్ పి. టి సి మున్సిపల్ కార్పొరేషన్)లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్స్ కల్పించిన తర్వాతే ఎలక్షన్లు నిర్వహించాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రవర్ణ పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చి పూర్తి ఫీజులను ప్రభుత్వం భరించాలి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలనీ కోరారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, కృష్ణ చారి, రమేష్ గౌడ్, సురేష్ ముదిరాజ్, రజక సంఘం వెంకటేష్, నాయి బ్రాహ్మణ సంఘం అశోక్, శేరిలింగంపల్లి మండల్ బీసీ సంఘం అధ్యక్షులు వల్లెపు మాధవరావు, గొల్ల ప్రసాద్ యాదవ్, వేణుగోపాల్, మరియు బీసీ సంఘం నాయకులు హాజరయ్యారు.



# దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నా

**కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకుంటా**

**పార్టీకి నమ్ముకున్న కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత స్థానం కల్పిస్తా**

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

దేవరకొండ మే 30 వార్త మిర్రర్ :దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి గ్రామ సమీపంలో ఉన్న దొంతినేని సంపతమ్మ ఫంక్షన్ హాల్ లో దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ లినేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేవరకొండ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేవరకొండ మండలంలోని రోడ్లు, మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం,వ్యవసాయం మెరుగుపరచడమే తన ప్రాథమిక లక్ష్యమని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టప ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని అన్నారు.దేవరకొండ మండల అభివృద్ధి, గ్రామ పంచాయతీల అభివృద్ధి ఇప్పటికే హామీ ఇచ్చిన కార్యక్రమాలు దాదాపుగా పూర్తి చేయడం జరిగిందన్నారు.అలాగే ఇంకా మిగిలి ఉన్న గ్రామాభివృద్ధిదేవరకొండ మండల



కాంగ్రెస్ పార్టీముఖ్యకార్యకర్తలతో కార్యక్రమాలు తన దృష్టికి తీసుకురావాలని,ఆ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. దేవరకొండ నియోజకవర్గ అభివృద్దేలక్ష్యంగా, పార్టీలకు అతీతంగా పని చేసి మీనమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ప్రతి కార్యకర్తలు ప్రజలందరికీ అందుబాటులో ఉండి,ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తానని అన్నారు.. ఈ కార్యక్ర మంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైటెక్ సిటీ ప్రాంతంలో ట్రాఫిక్ కష్టాల నుండి ప్రజలకు విముక్తి కల్పించండి

**సిపిఐ నాయకులు.. రామకృష్ణ**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హైటెక్ సిటీ. ఐటీ హబ్ ప్రాంతం.. ఇక్కడ రోజు ట్రాఫిక్ నరకం. కిలోమీటర్ రెండు కిలోమీటర్లు వెళ్లాలి అంటే గంటల తరబడి. ప్రయాణించాలి ముఖ్యంగా హైటెక్ సిటీ పరిసర ప్రాంతాలలో. ఐటీ ఉద్యోగులు ఉదయం 8. బయటికి ఉద్యోగ నిర్వహణ నిమిత్తం వెళ్తా ఉంటారు. కానీ ట్రాఫిక్ లో ఇరుక్కొని నరకయాతన అనుభవించి. పెద్ద కుస్తీ. చేసి జాబ్ కి వెళ్ళవలసిన దుస్థితి.. ఈ పరిస్థితులకు అనుగుణంగా రోడ్ల మరమ్మతులు కావచ్చు. లేక యూటర్న్ కావచ్చు. ముందస్తు హైటెక్ ప్రణాళికతో ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. కానీ రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ ను. పట్టించుకోక. సరైన. ప్రణాళిక లేక. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా ఇజ్జత్ నగర్ పరిస్థితి మరి దారుణం హైటెక్ సిటీ కూతపేట దూరంలో ఉన్న ఇజ్జత్ నగర్. ప్రతిరోజు ట్రాఫిక్ కష్టాలతో. మొదలవుతావుంది దినచర్య. ఇంటి నుండి కాలు తీసి బయట పెట్టాలంటే. బస్తీలోకి విపరీతమైన ట్రాఫిక్ వచ్చేసి. బస్తీలో ఉన్న రోడ్లన్నీ ట్రాఫిక్ మాయమైపోతున్నాయి. కానీ ఇక్కడ పాలకులు ఎవరు పట్టించుకునే పాపాన పోలేదు. శుక్రవారం రోజు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మాదాపూర్ ట్రాఫిక్ సిఐ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని సిపిఐ బృందం కోరడం జరిగింది సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ. శేర్లింగంపల్లి నియోజకవర్గం



కార్యదర్శి సిపిఐ నాయకులు రామకృష్ణ. జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రజానాట్యమండలి అధ్యక్షులు కూ న సుధాకర్. డిహెచ్పిఎస్ శేర్లింగంపల్లి కార్యదర్శి ఎస్ కొండలయ్య పాల్గొన్నారు.

# నేటి తరం పిల్లలు శారీరక శ్రమ మీద దృష్టి పెట్టేలా తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

**ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

మిర్యాలగూడ మే 30:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో బిఎల్ఆర్ బ్రదర్ ఎన్వీఆర్ యూత్ ఆధ్వర్యంలో నెల రోజుల నుండి నిర్వహించిన సమ్మర్ క్యాంప్ శుక్రవారం ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ క్రీడాకారులకు సమ్మర్ క్యాంప్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్, డ్రెస్ కిట్ అల్పాహారం అందించారు. చిన్నారి క్రీడాకారులతో సరదాగా కాసేపు వాలీబాల్ గేమ్ ను ఆడి శిక్షణ క్రీడాకారులని ప్రోత్సహించారు. ఆయన మాట్లాడుతూ నేటితరం పిల్లలు మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ కు అలవాటు పడి శారీరిక ఆరోగ్యం మీద దృష్టి పెట్టడం లేదన్నారు. సమ్మర్ క్యాంపులను ఉపయోగించుకొని భవిష్యత్ తరాల వారు శారీరక ఫిట్నెస్ సాధించి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. చిన్నారి క్రీడాకారులు చదువుతోపాటు క్రీడలను కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఎన్వీఆర్ ఫౌండేషన్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మైదానాన్ని వారి ఆధ్వర్యంలో ఎంత అభివృద్ధి చేశారో వివరించారు. ఇక ముందు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటివి నిర్వహిస్తామన్నారు. గత 15 ఏళ్లుగా ప్రతి సంవత్సరం దసరా సెలవుల్లో వాలీబాల్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీనియర్ క్రీడాకారుల మద్దతుతో అత్యంత అట్టహాసంగా భారీ ప్రైజ్ మనీ ఇతర సదుపాయాలతో టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ ఇచ్చిన కోచ్లను సన్మానించారు.కార్యక్రమంలో ఫౌండేషన్ ముఖ్యులు ఆడోత్ అశోక్ నాయక్, కాంగ్రెస్ జిల్లా



ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, మాజీ కౌన్సిలర్లు దేశిరెడ్డి శేఖర్ రెడ్డి, రుణాల్ రెడ్డి, వెంకన్న, కొమ్ము శ్రీను, 25వ వార్డు ఇన్చార్జి జానకిరామ్రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగునాయక్, బూడిద సైదులు, మహేందర్ రెడ్డి, వాకర్స్ అధ్యక్షులు లక్ష్మణ్, శరత్, కోచ్ లు నాగరాజు, అశోక్ చారి, మనోహర్,లక్ష్మణ్, అనిల్ కాంగ్రెస్ పార్టీ, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

# జూన్ 1న హైద్రాబాద్ లో బీసీల రాష్ట్ర స్థాయి సమావేశం

**బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి లింగంగౌడ్**

మిర్యాలగూడ , మే 30:-( వార్త మిర్రర్) రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్ల అమలు, దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన, భవిష్యత్తు బీసీ ఉద్యమ కార్యాచరణపై చర్చించేందుకు జూన్ 1న హైదరాబాద్ బంజారాహిల్స్ లో ఉన్న కళింగ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి బీసీ సంక్షేమ సంఘం, అనుబంధ సంఘాల ప్రతినిధులు, నియోజకవర్గ నేతలు హాజరు కావాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు, త్వరలో దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో సమగ్ర కులగణన అమలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను సమావేశంలో ప్రకటించనున్నట్లు లింగంగౌడ్ తెలిపారు.



# రాధా కృష్ణ ట్రస్ట్ సేవలు చిరస్మరణీయం

**- కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**

కల్వకుర్తి మే 30 వార్త మిర్రర్ ప్రతినిధి:- కడ్తాల్ మండలంలో బాలరాజ్ మేస్త్రి సంఘం అధ్యక్షుడు కుమార్తె కల్పన వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ రూ” 21000 ఆర్థిక సహాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీర కానుకగా ట్రస్ట్ చైర్మన్,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అందించారు. ఆయనకు తోడు కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రూ”5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ పేదింటి ఆడపడుచుకు వివాహానికి ఇబ్బంది అయిన ఆదుకోవడానికి తన ట్రస్ట్ ఉందని తెలిపారు. ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేదింటి ఆడపడుచు వివాహానికి ఇబ్బంది వస్తే మేనమామల ఆదుకోవడానికి తానున్నానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ డైరెక్టర్ లయక్ ఆలీ రైతు సమితి అధ్యక్షులు మంగళపల్లి నరసింహ మాజీ వార్డు సభ్యులు రామచంద్రయ్య హెచ్ఆర్ మహేష్ కుమార్ గౌడ్ నాయకులు సాలె పాండు పాండు నాయక్ మహేష్ గౌడ్ అంజి రాజా జగన్ యాదవ్ శంకర్ శ్రీకాంత్ శ్రీను వెంకటేష్ శ్రీను నాయక్ వరికుప్పల కృష్ణ వరికుప్పల వెంకటేష్ బోసు యాదయ్య వరికుప్పల అంజయ్య రేవల్లి యాదయ్య గండికోట నరసింహ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# థాయిలాండ్ జూలో భారతీయ పర్యటకునిపై పెద్దపులి దాడి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 30 : రీల్స్ పిచ్చిలో పడి చాలా మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నా వాటిని చూసి మిగతా వారు బుద్ధి తెచ్చుకోవడం లేదు. వెర్రి చేష్టలతో తమ ప్రాణాల మీదకు తెచ్చుకుంటూనే ఉన్నారు. తాజాగా థాయిలాండ్ దేశం లోని పట్టాయ పట్టణం లోని టైగర్ పార్క్ లో పెద్దపులితో రీల్స్ కు ప్రయత్నం చేసిన వ్యక్తిపై ఆ పులి దాడి చేసింది. చనువు ఇచ్చాను కదా అని రెచ్చిపోతావా అన్నట్లుగా సదరు టూరిస్టుపై ఒక్కసారిగా ఎటాక్ చేసింది. ఈ ఘటన థాయిలాండ్ లో లో జరగగా ఇందుకు సంబధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. థాయిలాండ్ లోని పట్టయా పట్టణం టైగర్ పార్క్ జూపార్కులో పులులను పట్టుకుని నడిచేందుకు అనుమతి ఇస్తారు. ఆ దేశానికి వెళ్లిన ఓ ఇండియన్ టూరిస్టు తాను పెద్దపులితో నడవాలని ఆశపడ్డాడు. దీంతో జూ పార్క్ సిబ్బంది సహాయంతో పులిని పట్టుకుని ఠీవీగా నడుచుకుంటూ ముందుకు కదిలాడు. అంతవరకు బాగానే ఉన్నా కొంత దూరం వచ్చాక పులి పక్కనే కూర్చుని దానిపై చేయి వేసి ఫోటో కోసం ప్రయత్నించాడు. దాంతో అప్పటి వరకు ప్రశాంతంగా ఉన్న ఆ పులికి చిర్రెత్తుకొచ్చింది. దాంతో ఉన్నట్టుండి ఆ టూరిస్టుపై దాడి చేసింది. పులి దాడికి దిగబోతున్నదని గ్రహించిన జూ సిబ్బంది తన చేతిలో ఉన్న చిన్న కర్రతో పులిని అదుపు చేసే ప్రయత్నం చేసినా అది ఆగలేదు. ఈ ఘటనలో సదరు టూరిస్టు స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలుస్తోంది.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన న కొండ భీమనపల్లి మాజీ సర్పంచ్

**- మాజీ సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి వెంకట్ రెడ్డి**

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బాలునాయక్**

దేవరకొండ మే 30 వార్తా మిర్రర్ దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామ సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి రెడ్డి లు శుక్రవారం నాడు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారిని ఎమ్మెల్యే బాలునాయక్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రజాపాలన రాష్ట్రంలో అభివృద్ధి పథంలో మరింత ముందుకు వెళ్తున్న కార్యక్రమాలను చూసి ఆకర్షితులై బారాస పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో దేవరకొండ నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని నియోజకవర్గ అభివృద్ధికి తను అహర్నిశలు కృషి చేస్తానని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :

మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎనక్లేవ్ కాలనీలోనీ పార్క్ లో ఎశియామ్ సాఫ్ట్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఓపెన్ జిమ్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ నాగార్జున ఎనక్లేవ్ కాలనీలోనీ పార్కులో ఎశియామ్ సాఫ్ట్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఓపెన్ జిమ్ ను ప్రారంభించడం జరిగినది అని, ఇలాంటి సదుపాయాలను ప్రైవేట్ సంస్థలు కాలనీలా అభివృద్ధి కొరకై ముందుకు రావడం మంచి విషయం అని, ప్రజలు ఇలాంటి సదుపాయాలను ఉపయోగించుకోవాలని, ఆరోగ్యం పై శ్రద్ధ వహించి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు,నాగార్జున ఎనక్లేవ్ కాలనీలోనీ పార్కులో ఈ యొక్క సదుపాయాలను కల్పించిన ఎశియామ్ సాఫ్ట్వేర్ సంస్థ వారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎశియామ్ సాఫ్ట్వేర్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పద్మనాభయ్య, హనుమ రెడ్డి, కాలనీ వాసులు, రామకృష్ణ వర్మ, రమణ రెడ్డి, అశోక్ రెడ్డి, వెంకటేశ్వరావు,శివ, లక్ష్మీ, గోపాల కృష్ణ,సురపురాజు, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన వాహనాలకు వేలం

కల్వకుర్తి మే 30 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలో ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అక్రమంగా నాటు సారాయి నల్ల బెల్లం రవణ సమయంలో పట్టుబడిన 4 ఫోర్ వీలర్స్, 22 టూ వీలర్స్, 1 త్రీ వీలర్ వాహనాలు మొత్తంగా 27 వాహనాలకు వేలం నాగర్ కర్నూల్ అసిస్టెంట్ ఎక్సైజ్ అధికారి యం. సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించగా 22 వాహనాలను వేలంలో పాల్గొన్న అభ్యర్థులు సొంతం చేసుకున్నారు. మొత్తం నగదు 3,60,495 వేల రూపాయలు తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం జరుగుతుందని ఎస్సై వివేక్ తెలియజేశారు



# బేకరీ,హొటళ్లలో శుభ్రత పాటించకపోతే చర్యలు:

**- పుర కమిషనర్ మహమ్మద్ షేక్**

కల్వకుర్తి మే 30 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలో బేకరీలు, హొటల్స్ వ్యాపారులకు పరిశుభ్రతను పాటించాలని అపరిశుభ్రత వాతావరణంలో వ్యాపార0 చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనీ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలో హొటల్స్ బేకరీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదులను, నిల్వ చేసే సామాగ్రి ఉండే గదిని అందులోని వస్తువులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న హొటల్స్ నిర్వాహకులకు రూ “ 80, వేల జరిమానా విధించారు.ప్రతి ఒక్కరు అనుమతులు తీసుకోని వ్యాపారాలు చేసుకోవాలని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో పర్యావరణం ఇంజనీర్ శివ, ఆర్ ఐ చంద్రయ్య పాల్గొన్నారు.

# పెరుగుతున్న ప్రీమియంలపైనే దిగులు

## జీవిత బీమా పాలసీదారుల మనోగతంపై సర్వే



న్యూఢిల్లీ, మే 9: పాలసీదారులకున్న ఆందోళనల్లో పెరుగుతున్న జీవిత బీమా ప్రీమియం మొత్తాలే ప్రధానమైనవని ఓ సర్వేలో తేలింది. జీవిత బీమా కొనుగోలు నిర్ణయాన్ని ముఖ్యంగా మూడు అంశాలు ప్రభావితం చేస్తున్నట్టు మంగళవారం విడుదలైన ఈ సర్వే నివేదిక పేర్కొన్నది. అవసరాలు, ఆర్థిక పరిమితులు, స్థోమతల ఆధారంగా జీవిత బీమాపై పాలసీదారులు ఓ నిర్ణయానికి వస్తున్నట్టు హన్సా రిసెర్చ్ తెలిపింది. దేశవ్యాప్తంగా దాదాపు 3,300 మంది జీవిత బీమా పాలసీదారుల అభిప్రాయాలను సేకరించి ఈ నివేదికను హన్సా తయారు చేసింది. కాగా, ఏ సంస్థలోనైతే బీమాను తీసుకున్నామో.. ఆ కంపెనీ సహకరించకపోవడం వల్ల కూడా పాలసీలను కొనసాగించలేకపోతున్నట్టు 22 శాతం మంది చెప్పడం గమనార్హం. ఇక ప్రతీ 10 మంది పాలసీదారుల్లో 8 మంది కనీసం 6 నెలలకోసారైనా బీమాను కొన్న తర్వాత తమ ఏజెంట్‌ను కలుసుకోవాలని కోరుకుంటున్నారు. డిజిటల్, ఆన్‌లైన్ విధానాలపై పాలసీదారుల్లో ఉన్న అవగాహన రాహిత్యం కూడా జీవిత బీమా కొనుగోళ్లలో ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. మొత్తానికి బీమా పాలసీల ప్రీమియంలు అందుబాటు ధరల్లో ఉండాలని మెజారిటీ ప్రజానీకం కోరుకుంటున్నట్టు తాజా సర్వే స్పష్టం చేసింది.

### ఐఆర్డీఏఐ నిర్ణయంపై హర్షం

జీవిత బీమా పాలసీలపై తీసుకున్న రుణాల చెల్లింపులను క్రెడిట్ కార్డుల ద్వారా చేయడాన్ని ఐఆర్డీఏఐ నిషేధించడంపట్ల బీమా కంపెనీలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల పాలసీదారులు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ఉంటారని అభిప్రాయపడ్డాయి. బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్డీఏఐ ఇటీవల.. బీమా పాలసీలపై తీసుకున్న రుణాలకు సంబంధించి పాలసీదారులు క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లిస్తే అంగీకరించవద్దని ఆదేశించిన విషయం తెలిసిందే.

# గ్లోబల్ మార్కెట్లోకి పాకో ఎఫ్5 ప్రో.. ఇవీ స్పెషిఫికేషన్స్..!




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ పాకో.. తన ఎఫ్ సిరీస్ 'పాకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్‌ను గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఒక్టాకోర్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ం జెన్ 1 ఎస్వోసీ ప్రాసెసర్, 120 హెర్ట్జ్ అమోలెడ్ డిస్ ప్లే విత్ సపోర్ట్ ఫర్ డోల్బీ విజన్ టెక్నాలజీతో వస్తున్నది. ఈ ఫోన్ ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ కలిగి ఉంటుంది. 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ విత్ సపోర్ట్ 67 వాట్ల వైర్డ్ టర్బో చార్జింగ్ అండ్ 30 వాట్ల వైర్ లెస్ చార్జింగ్ తో వస్తుంది. పాకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్ 8జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.36,000 (449 డాలర్లు) పలుకుతుంది. 12 జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.41,000 (499 డాలర్లు), టాప్ ఎండ్ మోడల్ 12 జీబీ రామ్ విత్ 512 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ ఫోన్ సుమారుగా రూ.45 వేలు (549 డాలర్లు) పలుకుతుంది. గ్లోబల్ మార్కెట్లో ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద ఈ ఫోన్లు 429 డాలర్లు, 449 డాలర్లు, 499 డాలర్లకు లభిస్తాయి. బ్లాక్, వైట్ కలర్ ఆప్షన్లలో ఈ ఫోన్ లభిస్తుంది. ఈ ఫోన్‌ను భారత్ మార్కెట్లో ఎప్పుడు ఆవిష్కరిస్తారన్న సంగతి వెల్లడించలేదు. అయితే, పాకో ఎఫ్5 5జీ ఫోన్ ఇప్పటికే భారత్ మార్కెట్లోకి వచ్చేసింది. 8జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ ధర రూ.29,999 పలుకుతున్నది.

### ఇవీ పాకో ఎఫ్5 ప్రో 5జీ స్పెషిఫికేషన్లు

పాకో ఎఫ్5 5జీ ఫోన్‌లో మాదిరిగానే పాకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్‌లో కూడా సిమ్, సాఫ్ట్ వేర్, డిస్ ప్లే స్పెషిఫికేషన్లు ఉంటాయి. డ్యుయల్ (సిమ్) పాకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 13 బేస్డ్ ఎంఐయూఐ 14 వర్షన్‌పై పని చేస్తుంది. 6.67-అంగుళాల డబ్ల్యూక్యూహెచ్ డీ ం (1,440ఐ3,200 పిక్సెల్స్) ఫ్లో అమోలెడ్ డిస్ ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తో వస్తున్నది. 240 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, 1400 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటది. పాకో ఎఫ్5 5జీ ఫోన్ ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ తో వస్తున్నది. 64-మెగా పిక్సెల్ సెన్సర్, 8-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ అల్ట్రా వైడ్ లెన్స్, 2-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ మాక్రో లెన్స్ కెమెరాలు ఉంటాయి. సెల్ఫీల కోసం 16-మెగా పిక్సెల్ కెమెరా సెన్సర్ ఉంటుంది. పాకో ఎఫ్5 5జీ ఫోన్ మాదిరిగానే కనెక్టివిటీ ఆప్షన్లు ఉంటాయి.

# 200 కోట్లతో జడ్చర్ల ప్లాంట్ విస్తరణ

## ఈటో ఎండీ పవన్ చావలి




హైదరాబాద్, మే 9: రాష్ట్రానికి చెందిన విద్యుత్ ఆటోల తయారీ సంస్థ 'ఈటో' టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నది. దేశీయంగా ఈ ఆటోలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని వచ్చే ఏడాది 10 వేల యూనిట్ల వాహనాలను విక్రయించాలని లక్ష్యం గా పెట్టుకున్నది. ఇందుకోసం జడ్చర్ల వద్ద ఉన్న ప్లాంట్ సామర్థ్యాన్ని రెండింతలు పెంచడానికి రూ.200 కోట్ల మేర పెట్టుబడి పెట్టనున్నట్టు ఈటో మేనేజింగ్ డైరెక్టర్ పవన్ చావలి తెలిపారు. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 1,500 యూనిట్ల ఆటోలను విక్రయించిన సంస్థ..వీటిలో హైదరాబాద్ రోడ్లపైన 300 వరకు వాహనాలు దూసుకుపోతున్నాయి. ప్రస్తుతం ఈ యూనిట్‌లో నెలకు 300 నుంచి 400 వాహనాలు ఉత్పత్తి అవుతున్నాయి.

### మరో రెండు వాహనాలు

వచ్చే ఏడాదిలోగా మరో రెండు వాహనాలను విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. దీంట్లో ఏడు సీట్ల కెపాసిటీ కలిగిన ఈ-ఆటోతోపాటు మినీ బస్సు కూడా ఉన్నది. ప్రస్తుతం సంస్థ రూ.3.5 లక్షలు మొదలుకొని రూ.4 లక్షల లోపు ధర కలిగిన ఆటోలను దేశీయంగా విక్రయిస్తున్నది. మరోవైపు, మహిళా సాధికారిత లక్ష్యంగా సంస్థ కీలక నిర్ణయం తీసుకున్నది. మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రధాన ధ్యేయంగా హైదరాబాద్‌లో 200 మందికి పైగా మహిళలకు ఈ-ఆటోలు నడపడంపై ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇస్తున్నట్టు చెప్పారు. త్వరలో వీరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది హైదరాబాద్‌లో ఈ ఆటోలు నడపనున్నారు. ఇప్పటికే ఇలాంటి కార్యక్రమంగా గుజరాత్‌లో చేపట్టింది.

### తెలంగాణ ఈవీ పాలసీ భేష్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈవీ పాలసీ భేషుగ్గావున్నదని పవన్ వెల్లడించారు. ఇప్పటికే ఇక్కడ దేశీయ, అంతర్జాతీయ సంస్థలు తమ యూనిట్లను నెలకొల్పుతున్నాయని, ముఖ్యంగా ప్రత్యేక క్లస్టర్‌లో వాహనాలు ఉత్పత్తి అవుతున్నాయన్నారు. కాలుష్య ఉద్గారాలను తగ్గించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆశాజనకంగా ఉన్నాయని చెప్పారు.

# దివాళా ప్రక్రియలో
# గో ఎయిర్.. స్లాట్స్‌పై టాటా.. ఇండిగో ఫోకస్!




నిధుల కొరతతో స్వచ్ఛంద దివాళా పరిష్కార ప్రక్రియ పిటిషన్ దాఖలు చేసిన ఎయిర్ లైన్స్ 'గోఫస్ట్' ఆస్తులు, లీజ్ హక్కులను సొంతం చేసుకునేందుకు టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియా, ఇండిగో ఎయిర్ లైన్స్ సంప్రదింపులు జరుపుతున్నాయి. దివాళా పరిష్కార ప్రక్రియ కోసం పిటిషన్ వేసినందున టికెట్ల విక్రయాలు నిలిపేయాలని గోఫస్ట్ యాజమాన్యాన్ని డీజీసీఏ ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించేందుకు గో ఎయిర్, ఎయిర్ ఇండియా ప్రతినిధులు అందుబాటులోకి రాలేదు. ఇండిగో అధికార ప్రతినిధి కూడా ఊహాగానాలపై స్పందించబోమని స్పష్టం చేశారు. గో ఎయిర్ లైన్స్ లెజర్స్‌తో టాటా గ్రూప్, ఇండిగో యాజమాన్యాలు వేర్వేరుగా సంప్రదింపులు జరుపుతున్నాయని. గోఫస్ట్ విమానయాన సంస్థకు న్యూఢిల్లీ, ముంబైతోపాటు వివిధ ఎయిర్ పోర్ట్ ఆపరేటర్ల వద్ద గల ల్యాండింగ్, పార్కింగ్ స్లాట్స్ కోసం ఈ రెండు సంస్థల ప్రతినిధులు సంప్రదిస్తున్నట్లు తెలిసింది. గో ఎయిర్ లైన్స్ లెజర్స్ తమ 36 విమానాలను తిరిగి స్వాధీనం చేయాలని డీజీసీఏ వద్ద ఫైలింగ్ చేయనున్నాయి. వివిధ విమానాశ్రయాల్లో గోఫస్ట్ స్లాట్లను సొంతం చేసుకోవడానికి టాటా ఎయిర్‌ఇండియాతోపాటు న్యూ ఎయిర్ లైన్స్ ఆకాశ ఎయిర్ కూడా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. గోఫస్ట్ విమానయాన సంస్థ రుణాల పునర్వ్యవస్థీకరణకు యత్నం, సర్వీసుల పునరుద్ధరణ సంక్లిష్టంగా మారాయన్న అభిప్రాయాల నేపథ్యంలో టికెట్ల విక్రయాలు నిలిపేయాలని ఆ సంస్థ యాజమాన్యాన్ని డీజీసీఏ ఆదేశించింది. గో ఎయిర్ విమానాల నిర్వహణకు ఆపరేటింగ్ లైసెన్స్ కొనసాగిస్తుందా.. లేదా? అన్న సంగతి రెండు వారాల్లో తేలనున్నది. గో ఎయిర్ సంస్థకు స్కై హై ఎక్స్ సీవీ లీజింగ్, ఏసీసీ ఎయిర్ క్రాఫ్ట్ లీజింగ్ ఐర్లాండ్, ఎస్ఎంబీసీ ఏవియేషన్ క్యాపిటల్ సంస్థలు ప్రధాన లీజుదారులుగా ఉన్నారు. 2005లో నుస్లీ వాడియా.. గో ఎయిర్ విమానయాన సంస్థను స్థాపించారు. తమ సంస్థ విమానాల్లో వాడుతున్న ప్రాట్ అండ్ విట్నీ ఇంజిన్లు ఊహించిన దానికన్నా వేగంగా దెబ్బ తింటున్నాయని, ముందస్తుగానే మూలన పడుతున్నాయని గో ఎయిర్ తెలిపింది. 2016 నుంచి గత ఫిబ్రవరి వరకు 500కి పైగా ప్రాట్ జీటీఎఫ్ ఇంజిన్లు రీప్లేస్ చేయాల్సి ఉందన్నారు. ఇంజిన్లు అందుబాటులో లేక విమాన సర్వీసులు నిలిపేయడంతో రూ. 10,800 కోట్ల నష్టాల్లో కూరుకున్నది. విడి భాగాల సరఫరాలో అంతరాయం, నూతన వాణిజ్య జెట్ లైనర్ విమానాల కొరతతో మరోసారి గో ఎయిర్ కష్టాలు వెలుగు చూశాయి. గతేడాది కేంద్రం నుంచి ఎయిర్ ఇండియాను స్వాధీనం చేసుకున్న టాటా.. మహారాజకు పూర్వ వైభవం తేవడానికి, విమాన సర్వీసులు పెంచడానికి చర్యలు చేపడుతున్నది. ఇటీవలే ఎయిర్ బస్, బోయింగ్ సంస్థలతో 470 విమానాల కొనుగోలుకు ఒప్పందాలు కుదుర్చుకున్నది. బడ్జెట్ ఆపరేటర్ ఇండిగో మార్చిలో దేశీయంగా 73 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చింది. దేశీయ విమానయాన మార్కెట్లో ఇండిగో దాదాపు 60 శాతం వాటా కలిగి ఉంది.



## తెలంగాణలో టర్క్ మోటర్స్

హైదరాబాద్, మే 9:దేశంలో తొలి ఎలిక్ట్రిక్ మోటర్‌సైకిల్ తయారీ సంస్థ టర్క్ మోటర్స్..తాజాగా తెలంగాణలోకి ప్రవేశించింది. హైదరాబాద్‌లో తన తొలి అవుట్‌లెట్‌ను కూకట్‌పల్లిలో మంగళవారం ప్రారంభించింది. 2 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ అవుట్‌లెట్‌లో అన్ని రకాల బైకులను అందుబాటులో ఉంచినట్టు కంపెనీ ఫౌండర్, సీఈవో కపిల్ శేల్క్ తెలిపారు. క్రటోస్ ఆర్ మాడల్ ధర రూ.1,68,374గా నిర్ణయించింది.



## పెన్నార్‌కు 682 కోట్ల ఆర్డర్

హైదరాబాద్, మే 9:పెన్నార్‌కు మరో రూ.682 కోట్ల విలువైన ఆర్డర్లు ఆకట్టుకోగలిగింది. ఈ ఆర్డర్లు టాటా స్టీల్, హిందుస్థాన్ కోకాకోలా, ఏపీఐ స్కాడ్ ప్రాసెసింగ్, జిమ్ ల్యాబోల నుంచి వచ్చాయని పేర్కొంది. అలాగే రైల్వే వర్టికల్‌కు ఐసీఎఫ్, రైట్స్, ఒరియంటల్, ఎస్‌సీఆర్, ఈసీఆర్‌ల నుంచి ఆర్డర్లు వచ్చాయని వెల్లడించింది.



## ఎస్‌సీఆర్‌కి 465 కోట్ల ఆదాయం

హైదరాబాద్ , మే 9 : దక్షిణ మధ్య రైల్వే(ఎస్‌సీఆర్) అంచనాలకుమించి రాణిస్తున్నది. గత నెలలో ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.465.38 కోట్ల ఆదాయం సమకూరినట్టు రైల్వే అధికారులు తెలిపారు. ఒక నెలలో ఇంతటి స్థాయిలో ఆదాయం రావడం ఇదే తొలిసారని రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. ఏప్రిల్ 2023లో 2.19 కోట్ల మంది ప్రయాణికులు రైల్వేను వినియోగించుకున్నారు. క్రితం ఏడాది ఇదే నెలలో 1.72 కోట్ల మంది ప్రయాణికులతో పోలిస్తే 27.10 శాతం అధికమని పేర్కొంది. రోజు నడిచే రైళ్లతోపాటు 65 ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టడం కూడా ఆదాయం పెరగడానికి దోహదం చేసినట్టు తెలిపారు. అలాగే 11.298 మెట్రిక్ టన్నుల సరుకు రవాణా చేసింది. తద్వారా రూ.1,106 కోట్ల ఆదాయం ఆర్జించింది.




## భారత్‌లో బెస్ట్ సెల్లింగ్ కారు మారుతి వ్యాగన్-ఆర్..!

కరోనాకు ముందుతో పోలిస్తే.. తర్వాతీ కాలంలో ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. సాధ్యమైనంత మేరకు స్పేసియస్‌గా, ఎక్కువ మంది ప్రయాణించడానికి వీలుగా ఉండే ఎస్‌యూవీ కార్ల కొనుగోళ్లకు మొగ్గుతున్నారు. గతేడాది 2022లో అమెరికన్లు ఫోర్డ్ ఎఫ్ సిరీస్ ఎస్ యూవీ కార్లపై మోజు పెంచుకున్నా.. తర్వాత ఇండియాలో బెస్ట్ సెల్లింగ్ కారుగా మన మారుతి వ్యాగన్-ఆర్ నిలిచింది. భారత్ మొదలు అగ్రరాజ్యం అమెరికా, బ్రిటన్, చైనా, జర్మనీ దేశాల్లో అత్యధికంగా అమ్ముడైన కార్ల వివరాలు తెలుసుకుందామా.. !

### ఫోర్డ్ 'సీ' సిరీస్ కార్లపైనే అమెరికన్ల మోజు

అగ్రరాజ్యం అమెరికాలో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కార్ల తయారీ సంస్థ ఫోర్డ్.. ఎఫ్ సిరీస్ కార్లపై అమెరికన్లు మనస్సు పారేసుకున్నారు. 2022లో అత్యధికంగా ఫోర్డ్ 'ఎఫ్' సిరీస్ కార్లు సొంతం చేసుకున్నారు. 2021తో పోలిస్తే గతేడాది (2022)లో 9,08,921 కార్లు అమ్ముడయ్యాయి. 2021లో 8,94,757 కార్లు సేల్ అయ్యాయి. 2022లో ఎస్‌యూవీ కార్లు 8,61,256 అమ్ముడు పోయాయి.